44 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి శాసనసభ నియోజకవర్గానికి నామినేషన్ల ముగింపు రోజైన గురువారినికి 44 మంది అభ్యర్థులు 76 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంయుక్తకలెక్టర్ జి.రాజకుమారి గురువారం తెలిపారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: ప్రత్తిపాడు నియోజకవర్గ అసెంబ్లీ నియోజకవర్గానికి 15 మంది అభ్యర్థులు 30 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్డీవో శ్రీకర్ తెలియజేశారు.

కంతేరులో సుచరిత ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మేకతోటి సుచరిత గురువారం కంతేరు గ్రామంలో ప్రచారాన్ని కొనసాగించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, గౌడ, ముది రాజ్, ముస్లిం కాలనీలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఫ్యాను గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచ్ బెజ్జం మహేష్, బెజ్జం నరేష్, వైసీపీ నాయకులు బి.వెంకటేశ్వరరెడ్డి, తాళ్ల శివ నాగ రాజు, రెడ్డి త్రివేణి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వలంటీర్లు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండల పరిధిలోని ప్రత్తిపాడు 3వ వార్డులో ఇద్దరు వలంటీర్లు తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి రామాంజనేయులు సమక్షంలో చేరారు. గొట్టం పరమేశ్వరరావు, గొట్టం బాజీ వీరిద్దరూ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వలంటీర్లను ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో మూడో వార్డులో ప్రచారం నిర్వహించారు.

సుశీల్ రాజా నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-తాడికొండ : కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మంచాల సుశీల్ రాజా గురువారం తమ నామినేషన్‌ను ఆర్‌వో ఎం.గంగరాజుకు అందజేశారు. తన మద్దతుదారులైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, నాయకులతో ర్యాలీగా మండల పరిషత్ కార్యాలయంకు చేరుకున్నారు. అనంతరం తన నామినేషన్ వేశారు. కార్యక్రమంలో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు, రైతు సంఘం నాయకులు గుర్రంకొండ సత్యానందం, రేపూడి శ్రీనివాసరావు, బండి సాంబయ్య, సీపీఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరబండి బాబురావు, కె.గోపాలకృష్ణ, కిరణ్ కుమార్, మహమ్మద్ పాల్గొన్నారు.

లోకేష్, పెమ్మసాని ని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారా లోకేష్‌ని, గుంటూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఉండవల్లి టిడిపి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన తాడేపల్లి మండల రూరల్ పార్టీల అధ్యక్షులు అమరాసుబ్బారావు, సామల నాగేశ్వరరావు, తాడేపల్లి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబసు, తదతరులు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో గురువారం హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా దోమ కాటు వలన వచ్చే వివిధ వ్యాధులలో ప్రధానమైనది, ప్రమాదకరమై నదన్నారు. ఆడ అనాఫిలిస్ దోమ మనిషిని కుట్టి శరీరంలోకి ప్లాస్మోడియం అనే వైరస్‌ను విడుదల చేస్తుందన్నారు. దీంతో లివరు, ఎర్ర రక్త కణాల్లో వైరస్ వృద్ధి చెందిన కొద్ది రోజుల్లో మలేరియాకు గురవుతారన్నారు. రాత్రి కుట్టే దోమ వల్లనే మలేరియా వస్తుందని, రాత్రి సమయంలో శరీరం కనపడకుండా బట్టలు ధరించాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి శాసనసభ అభ్యర్థిత్వానికి నంది పల్లి శ్రీనివాస్ గౌడ్ ఇండిపెండెంట్‌గా పోటీ చేయుటకు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని, నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పిస్తానని అందరి సంక్షేమా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ తనకు మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

'ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ' కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బ్రాడీపేట 2వ లైనులో ఉన్న ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో 'ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ' కార్యాలయాన్ని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ టి.సేవ కుమార్ గురువారం ప్రారంభించారు. తాను డబ్బు సంపాదనకు, పదవుల కోసం పోటీ చేయడం లేదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో మార్పు కోసం పోటీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పార్టీ కార్యాలయ ప్రారం భోత్సవంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ కార్యకర్తలు, శ్రేయోభి లాషులు పాల్గొన్నారు.

టీడీపీతోనే ఆటోనగర్ అభివృద్ధి : ఎంపీ అభ్యర్థి పెమ్మసాని

విశాలాంధ్ర-పెదకాకాని: గత వైస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆటో నగర్ అభివృద్ధిని విస్మరించారని, ఎంతో మంది జీవనోపాధి పొందుతున్న మోటారు వర్కర్లపై ఎమ్మెల్యే ముస్తఫా చిన్న చూపు చూశారని కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. గురువారం గుంటూరు ఆటో నగర్‌లో మోటార్ ఫీల్డ్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మౌలిక సదుపాయాలు లేక ఆటో నగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నా రని, వైస్సార్‌సీపీ ప్రభుత్వం లో హామీలు మాత్రం ఇచ్చారు. కానీ ఇటు వైపు రాలేదని విమర్శించారు. అదే విధంగా ముస్లిం మైనార్టీలను వైసీపీ వారు పట్టించుకోలేదని, గతంలో ముస్లిం మైనారిటీలను టీడీపీ ప్రభుత్వం అనేక రాజకీయ పదవులు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసమే బిజెపితో పొత్తు పెట్టుకున్నామని పేర్కొన్నారు. కూటమి తూర్పు నియోజకవర్గం అభ్యర్థి నసీర్ మాట్లాడుతూ ఆటోనగర్ వ్యాపారులకు, మెకానిక్ లకు అండగా ఉంటామని తెలిపారు. దుకాణాలు లేని వారికి కొత్తగా దుకాణాలు నిర్మించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నంబూరు సుభాని, రావి వెంకటరమణ, టీడీపీ నాయకులు షబ్బీర్, ముజీబ్, దేగల ప్రభాకర్, భారత్ రెడ్డి, ఉగ్గిరాల సీతారామయ్య, గౌస్, ఆటో నగర్ నాయకులు అబ్దుల్లా, ఖలీల్, భాషా, ముకబుల్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

వల్లభనేనికి నివాళులర్పించిన ముప్పాళ్ల

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంగళగిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జాయింట్ రిజిస్టర్ (రిటైర్డ్) వల్లభనేని సాయి ప్రసాద్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. గురువారం ఆయన భౌతికకాయాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, సీపీఐ సీనియర్ నాయకులు వెలుగోలు సాంబశివరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించేందుకు ముస్లిలంతా సిద్ధంగా ఉన్నారు

- ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : త్వరలో జరగనున్న ఎన్నికలలో ముస్లింలంతా తెలుగుదేశం పార్టీని గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారని ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్)రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి అన్నారు. గురువారం ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ముస్లింలకు ఎవరికీ న్యాయం జరగలేదని, గతంలో లాగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే మైనార్టీలకు లబ్ధి చేకూరేదని భావిస్తున్నారని ఆయన అన్నారు. ముస్లింలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలపై వాస్తవాలను తెలియజేయటానికి మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షిబ్లీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. గుంటూరు పార్లమెంట్ స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో గెలవడం తథ్యమని, పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాలలో శాసనసభ అభ్యర్థులు మంచి మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎంహెచ్‌పీఎస్ నాయకులు షేక్ సిరాజ్, షేక్ షాకీర్, పాల్గొన్నారు.

ఇండియా కూటమీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-తెనాలి : ఇండియా కూటమి పక్షాలు సీపీఐ, సీపీఎం, భారత్ బచావో, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి డా.చందు సాంబశివుడుని తెనాలి అసెంబ్లీ నియోజకవర్గస్థానానికి గురు వారం ఆనందోత్సవాలు, కోలాహలం మధ్య నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రకార్‌జైన్‌కు అందజేశారు. నామినేషన్‌కు ముందు బోస్ రోడ్డులోని సాంబశివుడి ఆసుపత్రి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ తదుపరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ర్యాలీగా చేరుకు న్నారు. తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సీపీఎం కార్యదర్శి బాబూ ప్రసాద్, సీపీఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, పట్టణ నాయకులు హుస్సేన్‌వలి, సీపీఐ నాయకులు కిరణ్‌బాబు, పాశం వెంకటేశ్‌లు అభ్యర్థి సాంబ శివునికి అభినందనలు తెలుపుతూ ఆయన గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య రక్షణ కోసం ఇండియా గెలుపు అవసరమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే కూటమి అభ్యర్థులు అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థి డా.చందు సాంబశివుడు, గుంటూరు పార్లమెంట్‌కు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం నియోజకవర్గ పార్టీ కార్యదర్శి బాబుప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తుందని అందుకు ప్రజలు బీజేపీ బలపరచిన అభ్యర్థులను ఓడించాలని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి డా.చందు సాంబశివుడు మాట్లాడుతూ అసెంబ్లీకి తనకు హస్తం గుర్తుపైన, పార్లమెంటుకు సీపీఐ అభ్యర్థి అజయ్ కుమార్‌కు కంకి కొడవలిగుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారా రామకృష్ణ, పొన్నూరు శశిధర్, శివన్నారాయణ, యస్. రామకృష్ణ, సీపీఐ నాయకులు బాలస్వామి, రవితేజ, వెంకట్ తదితరులు మాట్లాడారు.

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన వివేక విద్యార్థులు

విశాలాంధ్ర-తెనాలి : ఏప్రిల్ 2024లో దేశవ్యాప్తంగా ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐఐటిలలో అడ్మిషన్ల కొరకు కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) నిర్వహించిన జెఈఈ (మెయిన్స్) ఫలితాలను వెల్లడించింది. ఈ ఫలితాలలో తెనాలి వివేక విద్యాసంస్థల విద్యార్థులు 24 మంది అడ్వాన్స్‌డ్ పరీక్షలకు అర్హత సాధించారు. అర్హత సాధించడమే కాకుండా 5గురు విద్యార్థులు 90% పైగా సాధించి కేంద్ర ప్రభుత్వ ఎన్‌ఐటిలలో ఇంజనీరింగ్ కోర్సులలో అడ్మిషన్లకు అవకాశం పొందారు. జనవరి మరియు ఏప్రిల్ మాసాలలో రెండుసార్లు జెఈఈ పరీక్షలు నిర్వహించాట. గతంలోనే భార్గవ 99.4% సాధించగా బి.నాగపూజిత 95.3%, జయశ్రీ 93.2%, జాహ్నవి 92%, యశశ్రీ 90% సాధించారు. జిజిటి ధ్యేయంగా ఇంటర్ పూర్తిచేసిన ఈ విద్యార్థులు జాతీయస్థాయి పరీక్షలలో మంచి పర్సంటేజ్‌లు సాధించిన సందర్భంగా వివేక జూనియర్ కళాశాల ప్రాంగణంలో వివేక విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డా.కె.రామరాజు, జి.వెంకటరత్నంలు ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ జ్యోతి, కె.వి.బ్రహ్మం, సిఈఓలు ఉదయ్ కిరణ్, వెంకట్రామ్, ఎన్.శ్రీనివాస్, బాబూరావు, అనూరాధ, మురళి, రాంబాబు విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు, మెంమోంటోలు అందజేసి విద్యార్థులను అభినందించారు.

'మలేరియా అవగాహన'పై ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్‌ఓ) డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో డిఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి నగరంపాలెం మూడు బొమ్మలు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రోగ్రామ్ హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హెల్ప్ డెస్క్, నామినేషన్ల వివరాలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఎన్నికల అబ్జర్వర్ ఎస్.పి.కార్తీక గురువారం గుంటూరు తూర్పు (95) రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను, గురువారం వరకు అందిన నామినేషన్ల వివరాలను పరిశీలించారు. నగర కమిషనర్, తూర్పు రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంకు ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు అందిన నామినేషన్ల వివరాలను అబ్జర్వర్‌కి వివరించారు. అబ్జర్వర్ తూర్పు నియోజకవర్గంలోని ఓటర్లు, పోలింగ్ కేంద్రాల సంఖ్య, సమస్యాత్మక కేంద్రాల వివరాలు, నామినేషన్లను అడిగి తెలుసుకున్నారు.

నారా లోకేష్, గల్లా మాధవి సమక్షంలో టీడీపీలోకి వలసల పరంపర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బీసీ సెల్ నగర అధ్యక్షుడు, వడ్డెర సంఘ నేత పల్లపు శివరామకృష్ణ, పాదాల మధు, అబ్దుల్ ఖాన్, అబ్దుల్ ఖాన్, కాటమాల అశోక్, టీడీపీలో చేరారు. వారందరికీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని కోరారు. **36వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం** స్థానిక స్థంబాలగురువులో టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొని గల్లా మాధవితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

జేఈఈ మెయిన్ ఫలితాలలో భాష్యం విద్యార్థుల అసామాన్య ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జేఈఈ మెయిన్-2024 ఫలితాలలో భాష్యం ఐఐటీ జెఈఈ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ తెలిపారు. గురువారం చంద్రమౌళినగర్ లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ఏప్రిల్లో జరిగిన జేఈఈ మెయిన్ పరీక్షలో భాష్యం విద్యార్థి ఎం.జిష్ణుసాయి ఆలిండియా టాప్ మార్కు 300కి 300 మార్కులు సాధించి 100 పర్సంటైల్‌తో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 18వ ర్యాంకును సాధించారన్నారు. అదేవిధంగా ఎం.సాయియశ్వంత్రెడ్డి 100 పర్సంటైల్ ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 36వ ర్యాంకును, ఈడబ్ల్యూఎస్ విభాగంలో ఆలిండియా 4వ ర్యాంకును కైవసం చేసుకున్నారని తెలిపారు. వివిధ కేటగిరీలలో ఎం. సాయి యశ్వంత్రెడ్డి ఆలిండియా 4వ ర్యాంకు, ఎం.జిష్ణుసాయి ఆలిండియా 18వ ర్యాంకు, డి.భరత్ చంద్ర ఆలిండియా 20వ ర్యాంకు, కె.జె. వివేక్ ఆలిండియా 33వ ర్యాంకు, ఎం.సాయియశ్వంత్రెడ్డి ఆలిండియా 36వ ర్యాంకు, జి. జాన్ ఆలిండియా 49వ ర్యాంకు, కె. హర్షిత ఆలిండియా 50వ ర్యాంకు, పి. శ్యామ్ ఆలిండియా 62వ ర్యాంకు, జె. మణిప్రదీప్ ఆలిండియా 69వ ర్యాంకు, కె. చైతన్య ఆలిండియా 77వ ర్యాంకు, ఎ. గణేష్ దత్తా ఆలిండియా 78వ ర్యాంకు, కె.శ్రేయ ఆలిండియా 82వ ర్యాంకు వంటి 100లోపు అత్యుత్తమ ర్యాంకులతో పాటు ఆల్ ఇండియా 200లోపు 25 ర్యాంకులు, 500లోపు 54 ర్యాంకులు, 1000లోపు 78 ర్యాంకులు కైవసం చేసుకొని 71.68శాతం సక్సెస్ రేట్‌తో తమ సత్తా చాటారన్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రు లకు, అధ్యాపకులకు ఛైర్మన్ రామకృష్ణ, భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ హనుమంతరావులు అభినందనలు తెలిపారు.

నందివెలుగు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 4వ శాఖ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని గౌతమ బుద్ధారోడ్డు ఉషోదయ మార్కెట్ ఎదుట నంది వెలుగు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 4వ శాఖ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ సులభంగా రుణాలు ఇవ్వటం సొసైటీ బ్యాంక్ ప్రత్యేకత అన్నారు. రాజధాని ప్రాంతంలో రైతులు, వ్యాపారులకు మెరుగైన సేవలను సొసైటీ అందిస్తుందని అన్నారు. నంది వెలుగు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ తోట లక్ష్మీ కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ, గుంటూరు, నందివెలుగులో మూడు శాఖలు ఉండగా, 4వ శాఖ మంగళగిరిలో ప్రారంభించటం జరిగిందన్నారు. సామాన్యుడికి అందుబాటులో ఉండి నందివెలుగు కో-ఆపరేటివ్ బ్యాంకు 2020లో ప్రారంభం కాగా, నేటికి రూ.80 కోట్లు బుక్ వాల్యూతో ఉందన్నారు. జాతీయ పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు, పట్టణ ప్రముఖులు పోతినేని శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో నారాయణ విజయకేతనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జేఈఈ మెయిన్స్-2024 పోటీ పరీక్షా ఫలితాల్లో ఆలిండియా ఓపెన్ కేటగిరీ ర్యాంకులు వరుసగా 1, 5, 6, 7, 8, 10, 12 నారాయణ సంస్థల విద్యార్థులు కైవసం చేసుకోగా గుంటూరు జిల్లా నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారని నారాయణ కళాశాల బృందావన్ గార్డెన్స్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభకు హాజరైన విజేతలకు అకడమిక్ ఇన్చార్జ్ తార్నాక చంద్రశేఖర్, డీజియం శ్రీనివాసరెడ్డి, కోర్ డీన్ వీరగంధం శ్రీనివాసరావు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు నారాయణ అన్ని కేటగిరీలలో 1000 లోపు 9 మంది, బి.ధరణి 195 ర్యాంకు, బి.చైతన్య 405 ర్యాంకు, యన్.శ్యామ్ కుమార్ 473, జె.హర్షిత 514, ఎ.అఖిల్ రాజేంద్రన్ 583 ర్యాంకు, టి.మహాలక్ష్మి 596, కె.వెంకట సాయి పవన్ కుమార్ 736 , కె.రోహిత్ 867, వి.సైనీ 939, 2000 లోపు 19 మంది, 5000 లోపు 32 మంది, 10000 లోపు 58 మంది అత్యుత్తమ ర్యాంకులు పొందారని ఏజీఎం హనుమంతరావు తెలియజేశారు. డీన్లు వల్లభరావు, ఏజియం హనుమంతరావు, సురేష్ విజేతలను వారి తల్లిదండ్రులను అభినందించారు.

గుంటూరు తూర్పుకు 29 మంది, పశ్చిమకు 38 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గం (95)కు ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు 29 మంది అభ్యర్థులు 43 సెట్ల నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని నగర కమిషనర్, తూర్పు రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం (94)కు ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు 38 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్య లక్ష్మీ గురువారం వేరు ప్రకటనల్లో తెలిపారు. నామినేషన్లను ఈ నెల 26 (శుక్రవారం) స్క్రూట్నీ చేసి నిబంధనల మేరకు ఉన్న నామినేషన్ల వివరాలు తెలియచేస్తామన్నారు. 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

రిలయన్స్ జ్యువెల్స్ వింధ్య కలెక్షన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు: భారతదేశపు ప్రముఖఆభరణాల బ్రాండ్ రిలయన్స్ జ్యువెల్స్ ఈ సంవత్సరం అక్షయ తృతీయ రోజున వింధ్య కలెక్షన్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రత్యేకమైన, అద్భుత మైన కలెక్షన్లతో పండుగలను జరుపుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. 'జ్యువెల్స్ ఆఫ్ ఇండియా' కలెక్షన్ సిరీస్‌లో తొమ్మిదోదైన వింధ్య మధ్యప్రదేశ్‌లోని గొప్ప కళా సంప్రదాయాల నుంచి ప్రేరణ పొందింది. వారణాసిలోని రిలయన్స్ జ్యువెల్స్ స్టోర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఫ్యాషన్ ఐకాన్, బాలీవుడ్ దివా దిశా పటానీ ప్రత్యేక ఫెస్టివల్ కలెక్షన్‌ను ఆవిష్కరించారు. హిందూ సంస్కృతిలో శ్రేయస్సు, సమృద్ధిని సూచించే పవిత్ర పండుగ అక్షయతృతీయ, ఆభరణాలు కొనడానికి సరైన సంద ర్భమిది. రిలయన్స్ జ్యువెల్స్ వింధ్య కలెక్షన్స్ మధ్యప్రదేశ్ గొప్ప సాం స్కృతిక వారసత్వం, నిర్మాణ వైభవానికి నివాళి అర్పించే విధంగా అద్భుతమైన ఆభరణాల శ్రేణిని అందిస్తోంది. గ్వాలియర్ కోట, సాంచి స్థూపం, ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయం, మితౌలి, బటేశ్వర్ దేవాలయాలు మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ కట్టడాల స్ఫూర్తితో ప్రతి నగను డిజైన్ చేసినట్లు రిలయన్స్ జ్యువెల్స్ సీఈవో సునీల్‌నాయక్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన గుంటూరుసిటీ కాపురస్తురాలు, దొడ్ల వెంకట సుధీర్ గారి భార్య రాధికాసుధీర్ గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది.27-03-2024న దఖలు దస్తావేజు నెం.8556/2024 యస్.ఆర్.ఓ.నల్లపాడు ద్వారా కొమ్మినేని సాయికృష్ణ గారి వద్ద నుండి దఖలు పొంది సర్వ సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవించుచున్న ఆస్తి అయివున్నది. అట్టి ఆస్తికి చెందిన లింకు దస్తావేజులలో ఒక ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.2072/1997 యస్.ఆర్.ఓ. నల్లపాడు పోయినది, దొరకలేదని తెలిపియున్నారు. కావున పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని ఎవరికైననూ ఏవిధమైన క్లెయిములు, అభ్యంతరములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు ఉన్నచో 15 రోజుల లోపు వ్రాతపూర్వకముగా దిగువ చిరునామాకు తెలియజేయగలరని, గడువులోపల ఎటువంటి క్లెయిములు తెలియజేయనిచో షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి ఆక్షేపణలు వగైరాలు లేని ఆస్తిగా పరిగణించబడును.

షెడ్యూలు:గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥,అడవి తక్కెళ్ళపాడు గ్రామపంచాయతీ ఏరియా ప్రస్తుతం జి.ఎం.సి ఏరియాలో చేరిన పెద పలకలూరు గ్రామ డి.నెంబర్ 273/3 ప్లాట్ నెం:2లో చ.గ 224లు స్థలమునకు హద్దులు. తూర్పు: కోలిశెట్టి వెంకట చెంచు లక్ష్మిగారి ప్లాట్ నెం.1 అ.63లు, దక్షిణం: ఇతరుల ఆస్తి. అ.32లు, పడమర: బొల్లేపల్లి రవిశంకర్ గారి ప్లాట్ నెం.3 హద్దు, అ.63లు, ఉత్తరం: అ.30లు వెడల్పు రోడ్డు, అ.32లు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, కాకుమానువారితోట 4వ లైను, డోరు నెం.7-11-197/బి కాపురస్తులు అడుసుమల్లి వెంకటస్వామి గారి భార్య అడుసుమల్లి వరలక్ష్మి (సెల్: 89859 65119) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. V1952760 ఒరిజినల్‌ను ది.14-04-2024న నా ఇంటివద్ద నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినది. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, బ్రాడీపేట 4/20వ లైను, మెయిన్ రోడ్డు, డోరు నెం.5-55-12రు కాపురస్తులు తోట శ్రీనివాసరావు గారి కుమారుడు తోట శివ (సెల్: 91822 82050) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. W1087726 ఒరిజినల్‌ను ది.10-04-2024న నా ఇంటి వద్ద నుండి పట్టాభిపురం సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినది. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

జేఈఈ మెయిన్ పరీక్షలో విజ్ఞాన్ విజయపరంపర

విశాలాంధ్ర-గుంటూరు : జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 'విజ్ఞాన్' విద్యార్థులు విజయ పరంపర మోగించారని విజ్ఞాన్ విద్యా సంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాల, గుంటూరులోని మహిళా కళాశాల ప్రిన్సిపల్స్ జె.మోహన్ రావు, వై.వెంకటేశ్వర రావులు మాట్లాడుతూ మా వద్ద ఐఐటీ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థు లలో 50 శాతం మంది విద్యార్థులు 90 శాతం పర్సంటైల్ సాధించారన్నారు. ఇందులో ఐ.హనీత్ (99.67), ఎం.స్నేహ(99.46), బి.యోగవిజయకుమార్ (99.30), ఏ.రోహన్ (98.69), కె.లీలావతి(98.30), వి.అభిరామ్(96.87), కె.శివనాగ రాజు (96.47), టి.సంజయ్ తేజ(96.41), పి.గౌతమ్(96.03), ఎం.వివేక్ పూజిత్ కుమార్ (95.72), వై.నాగ వీర కార్తికేయ(90.96), కె.తరుణ్ గుప్త(90.49), బి.హేమంత్(90.21)లు ఉత్తమ పర్సంటైల్‌తో రాణించారని వెల్లడించారు. 95 శాతం పర్సంటైల్ పైన 10 మంది విద్యార్థులు ఉన్నారని, 90 పర్సంటైల్‌కు పైగా 22 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర లావు రత్తయ్య, వడ్లమూడి, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జె.మోహన్‌రావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

పేదల భవిష్యత్‌కు పునాదులు వేసిన జగన్

విశాలాంధ్ర-గుంటూరుకార్పొరేషన్: రాష్ట్రంలో పేదల బంగారు భవిష్యత్తుకు ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గట్టి పునాదులు వేశారని, మరొక్క అవకాశం ఇస్తే ఆ పునాదుల మీద బహుళ అంతస్తుల సౌధాన్ని నిర్మిస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని అన్నారు. గుంటూరు నగరంలోని 35, 20వ డివిజన్లలో గురువారం జరిగిన మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రంలో నవరత్నాలతో ఓ పక్క పేదలకు సంక్షేమ పథకాలు అందజే స్తూనే మరోపక్క ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేశా రని, పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చారని, పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తున్నాం న్నారు. గురువారం ఉదయం మంత్రి రజిని నగరంలోని 35 వ డివిజన్ పరిధిలో జూట్‌మిల్లు, టీజేపీఎస్ కాలేజీ, రామానుజకూటం, కృష్ణనగర్, కుందుల రోడ్డు, జార్జి పేట, పట్టాభిపురం మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు.

27న రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాక

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో మే 13న జరగనున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో మొదటిసారి ఓటేయనున్న ఓటర్లను ఉద్దేశించి ఈ నెల 27వ తేదీ ఉదయం 7 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్ గార్డెన్స్ శ్రీ వెంకటేష్ ఎన్టీఆర్ స్టేడియానికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా దిశా నిర్దేశం చేయనున్నారని కేంద్ర ఎలక్షన్ కమిషన్ గుర్తింపు పొందిన లెట్స్ ఓట్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కె.మాలకొండయ్య, జిల్లా కన్వీనర్ టి.బాలాజీ శ్రీనివాస్‌లు గురువారం తెలిపారు. వివిధ కళాశాలల నుంచి 18 సంవత్సరాలు దాటిన విద్యార్థులు, యువతీ, యువకులు 2వేల మంది ఈ కార్యక్రమం అనంతరం మూడు కిలోమీటర్ల నడక కార్యక్రమం ఎన్టీఆర్ స్టేడియం నుంచి మదర్‌థెరీస్సా విగ్రహం, కొరిటిపాడు, ఐటీసీ హోటల్ మీదుగా ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూండి, జాయింట్ కలెక్టర్ ఎన్.రాజ కుమారి, నగర కమిషనర్ చేకూరి కీర్తి ఇతర ఎన్నికల అధికారులు పాల్గొంటారని వారు వెల్లడించారు.

అమరావతి రైతుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్ర రాజధానిగా అమరావతి ఉండాలని గురువారం సాయంత్రం తాడేపల్లి కొత్తూరు సెంటర్, గేటు సెంటర్లో అమరావతి జేఏసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి అమరావతి రైతులు, మహిళలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎవరైతే అమరావతి రాజధాని నిలుపుతారో వారిని ఎన్నుకోవాలని వారికే ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, కట్ట రాజేంద్ర, ఆకుల ఉమామహేశ్వరరావు, స్వరాజ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు: జేఈఈ మెయిన్ 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు కె సి.భసవ రెడ్డి, 3వ ర్యాంకు టి.నికిలేష్, 6వ ర్యాంకు హిమాన్స్ తాలార్, 9వ ర్యాంకు రెడ్డి అనీల్‌లతో పాటు 100 లోపు 25 ర్యాంకులు, 200 లోపు 46 ర్యాంకులు సాధించారని ఎగ్జిక్యూటివ్ ఏజీఎం దుర్గా ప్రసాద్ తెలిపారు. గుంటూరు జోన్ నుంచి అన్ని కేటగిరిలో కలిపి ఎస్ భార్గవ్ సాయి రాజ్ 36వ ర్యాంకు, షేక్ రియాజ్ 166వ ర్యాంకు, ఎస్.వెంకట అస్విత 340వ ర్యాంకు, కె.రమణ గోపాల్ 394వ ర్యాంకు, పి.జ్యోతిక 410వ ర్యాంకు, కె.తేజ వర్ధన్ 629వ ర్యాంకు, వి.స్నేహ ప్రియ 683వ ర్యాంకు, పి.మణికంఠ 793వ ర్యాంకు, జి.రుషితా రెడ్డి 924వ ర్యాంకులతో పాటుగా 1000లోపు 12 మంది, 2000 లోపు 35 మంది, 5000లోపు 72 మంది, 10000 లోపు 153 మంది సాధించారని తెలియజేశారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ అభినందించారు. ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్, డీన్స్ కిషోర్ కుమార్, చంద్రశేఖర్, క్రిష్ణ అసోసియెట్ డీన్ హరిబాబు, ప్రిన్సిపాల్ బాల సుబ్రమణ్యం ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు, ఆధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

సమస్యను ప్రథమ దశలో గుర్తిస్తే చికిత్స సులభతరం

- ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ యశస్వి రమణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమస్య ఏదైనా ప్రథమ దశలో గుర్తిస్తే చికిత్స చేయటం సులభమని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ యశస్వి రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మసి కళాశాలలో డాక్టర్ రమణ యశస్వి 'ఆర్థరైటీస్'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జువినైల్ ఆర్థరైటీస్, రుమటాయిడ్ ఫీవర్, బ్యసిల్లో ఆర్థరైటీస్, స్పాండిలో ఆర్థరైటీస్, రుమటాయిడ్ ఆర్థరైటీస్, ఆస్టియో ఆర్థరైటీస్ లక్షణాలు వాటి నిర్ధారణ పరీక్షలు రావటానికి గల కారణాలు నివారణోపాయాలు, చికిత్సా విధానాలను విద్యార్థులను వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవటం వలన ఎలాంటి ఆర్థరైటీస్‌నైనా నివారించవచ్చున్నారు. కళాశాల యాజమాన్యం డాక్టర్ రమణను శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ఫార్మసి ప్రాక్టీస్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ డాక్టర్ ఎస్.హేమకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

4 నియోజకవర్గాలు జనరల్ అబ్జర్వర్‌గా నరేంద్ర

విశాలాంధ్ర-నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు పెదకూరపాడు, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను జనరల్ అబ్జర్వర్‌గా నియమితులైన బూరె సర్వేశ్వరుడు నరేంద్ర గురువారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి శివ శంకర్ లోతేటిని నరేంద్ర మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఛాంబర్‌లో కలిశారు.ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంబంధించి సమస్యల నివారణకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు 91546 90367 సెల్ నెంబర్‌లో అందుబాటులో ఉంటానని ఆ సమయంలో ఎవరైనా ఫోన్ చేసి సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చన్నారు.

రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనత సీఎం జగన్‌దే

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రాష్ట్రాన్ని రాజధాని లేనిదిగా చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని కాంగ్రెసు కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ న్యాయ యాత్ర పేరిట నిర్వహిస్తున్న యాత్ర గురువారం సత్తెనపల్లి వచ్చింది. ఈసందర్భంగా తాలూకా సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక హోదాకు తూట్లు పొడిచారన్నారు. రాష్ట్రంలో ఒక్క పరిశ్రమైనా ఈ ఐదేళ్లలో వచ్చిందా అని ప్రశ్నించారు. చంద్రబాబు రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానన్న విషయం కనీసం వారి ఐదేళ్లలో గుర్తుందాన‌న్నారు. రాజన్న నిర్మించిన ప్రాజెక్టులు కనీస మరమ్మత్తులకు నోచుకోలేదన్నారు. సత్తెనపల్లిలో జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింది కాలువలలో ఒక్క తట్ట మట్టి పనైనా చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తుందన్నారు. ప్రత్యేక హోదా వలన ప్రతి నియోజక వర్గానికి పరిశ్రమలు వస్తాయన్నారు. యువ తకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావాలంటే సీపీఐ, సీపీఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా చుక్కా చంద్ర పాల్, నరసరావు పేట పార్లమెంట్ అభ్యర్థి అలెగ్జాండర్‌లనుపరిచయం చేశారు.

సీఎం జగన్ నమ్మకాన్ని నిలబెట్టండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని గెలిపించి..సీఎం జగన్‌కు బహుమతిగా ఇవ్వాలని నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. అచ్చంపేట మండలం పరిధిలోని కస్తలలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజలు వారికి ఘనస్వాగతం పలికి హారతులు పట్టారు. ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం జగన్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తున్న సీఎం జగన్ 13 ఎంపీ స్థానాలను బీసీలకు కేటాయించారన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగిరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ చిలకా చంద్రయ్య, నెల్లూరు చంద్రబాబు, షేక్ జానీ, ఎంపీటీసీ కృష్ణ నాయక్, జడ్పీటీసీ సభ్యులు విజయ ప్రతాపరెడ్డి సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు వెళ్ళారన్న అక్కసుతో వైసీపీ వర్గాలపై దాడీ

విశాలాంధ్ర-వినుకొండ : మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత టీడీపీ అభ్యర్థి జీవి ఆంజనేయులు ఆయన సొంత గ్రామమైన ఈపూరు మండలం ఇనుమళ్ళ గ్రామంలో స్వల్ప వివాదాలను ఆసరాగా తీసు కొని వైసీపీ వర్గంపై దాడులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొల్లా మాట్లాడారు. బుధవారం వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి నామి నేషన్ కార్యక్రమానికి వైసీపీ వారు వెళ్లారన్న అక్కసుతో బుధవారం రాత్రి టీడీపీ వారు వైసీపీపై దాడి చేయడంతో లక్ష్మీనారా యణ, వినోద్ అనే ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడట ంతో వారిని నరసరావుపేట ఆసుపత్రికి తరలించడం జరిగిందని, పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో వారిద్దరిని గుంటూరు తరలించడం జరిగిందని, బొల్లా తెలిపారు. వైసీపీకి చెందిన చల్లా బుజ్జి, పద్మ, ఆంజనేయులు గృహాలపై దాడులు చేయడం జరిగిందన్నారు. టీడీపీ దాడుల ఘటనలపై, ఎలక్షన్ కమిషన్‌కు పోలీసు ఉన్నతాధి కారులకు తాము ఫిర్యాదు చేయను న్నట్లు బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ సమావేశంలో ఈపూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, గోనుగుంట్ల హనుమయ్య, ఉన్నారు.

వినుకొండ, బొల్లాపల్లి, నూజండ్ల వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



విశాలాంధ్ర - వినుకొండ :ఈ ఎన్నికల్లో ప్రజలు ఏమాత్రం ఆదమరిచినా, పొంపాటున ముఖ్యమంత్రి జగన్ దొంగ నాటకాలు నమ్మినా రాష్ట్రం రౌడీల పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం, విఠంరాజుపల్లి వద్ద జీవీ అతిథిగృహం వేదికగా పెద్దఎత్తున చేరికలు జరిగాయి. బొల్లాపల్లి మండలం మేకలదిన్నె తండా నుంచి 10 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరాయి. అంతకుముందు వినుకొండ 2వ వార్డు సీతయ్య నగర్‌కు చెందిన 5 కుటుంబాలు వైసీపీకి వీడ్కోలు పలికి తెలుగు దేశం పార్టీ కండువా కప్పుకు న్నాయి. నూజండ్ల మండలం తిమ్మాపురం నుంచి 15 కుటుంబాలు, బొల్లాపల్లి మండల కనుములచెరువు నుంచి 5 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నాయి. జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వారందర్నీ సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త నాగశ్రీను పాల్గొన్నారు.

ప్రతిపక్షాల ఆరోపణలు అవాస్తవం



విశాలాంధ్ర-దుర్గి : వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కాగితాలకే పరిమితమని విపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి కొట్టిపారేశారు. దుర్గి పట్టణంలో గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రికార్డులను పరిశీలించి వాస్తవాలను మాట్లాడాలని ప్రతిపక్షాలకు ఆయన హితవుపలికారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. దుర్గి మండలానికి సంబంధించి రూ.212 కోట్లు వివిధ పథకాలు క్రింద ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. జగన్‌మోహన్ రెడ్డి ఆలోచన చేసి లా చదివిన వారికి రూ.5 వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, మాచర్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ బత్తుల ఏడుకొండలు, వైఎస్సార్‌సీపీ యువజన సంఘం మండల కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, సర్పంచ్ చాట్ల శాంతరమేష్, ఉప సర్పంచి రాయపాటి మాణిక్యం, చింతా రామకృష్ణ ఉన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం పటిష్ట చర్యలు

■ జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వేరు వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో సత్వరం చర్యలు తీసుకోవటం జరిగిందని, సి విజిల్ ద్వారా మొత్తం 1091 కేసులు నమోదు కాగా అందులో 846 నిజనిర్ధారణ కాగా 245 నిరాధారణమైనవిగా గుర్తించటమైనవని జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ(ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా, సోషల్ మీడియా సెల్,) 24/7 కాల్‌సెంటర్, కంప్లైంటింగ్ మానిటరింగ్ సెల్, రిపోర్ట్ మేనేజ్‌మెంట్, డిస్ట్రిక్ట్ గ్రీవిన్స్ అండ్ కంప్లైంట్స్-రిఅడ్రెసల్ సెల్ విభాగం ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, ఫీల్డ్ మానిటరింగ్ యూనిట్ అండ్ ఎంసీసీ, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, పర్మిషన్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ తదితర అంశాలకు సంబంధించిన డెస్కులపై నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ పర్య వేక్షణ కూడా నిరంతరం కొనసాగుతుంది. ఇందులో వెబ్ క్యాస్టింగ్, వీఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీమ్‌ల విధులను కూడా పర్య వేక్షించడం జరుగుతుందన్నారు. అలాగే పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, నాయకులు ఉపయోగించే వాహనాల అనుమతికి సంబంధించిన రిపోర్టుల పరిశీలన, రూట్ మ్యాప్ పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల వారీగా నోడల్ అధికారుల సమాచారం, జిల్లాలో ఎన్నికల సంబందిత కార్యక్రమాల పై సమాచార పౌర సంబంధాల శాఖ ఎన్నికల మీడియా సెంటర్ నుంచి సమా చారాన్ని కూడా మీడియాకు అంది వ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమా వళిని ఉల్లంఘించిన వారిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటు నుంచి 24వ తేదీ వరకు కోడ్ ఉల్లంఘన సహితమైన పబ్లిక్, ప్రయివేటు వ్యక్తులకు సంబంధించి పోస్టర్లు, గోడరాతలు, పార్టీజెండాలు తొలగించడంతో పాటు విగ్రహాలకు ముసుగులు వేయిం చడం జరిగింది. పబ్లిక్ ప్రపార్టీకి సంబంధించి 1331 వాల్ రైటింగ్స్, 3820 పోస్టర్లు, 3472 బ్యానర్లు, 3610 ఇతరత్రా వాటితో కలిపి మొత్తం 12233 వాటిని ఫిర్యాదు అందిన గంటల వ్యవధిలోనే తొలగించడం జరిగింది. ఎంసీసీ ఉల్లఘించిన పలువురిపై ఎఫ్ఐఆర్ కేసులు, షోకాజ్ నోటీసులు, అధికారుల సస్పెన్షన్ కూడా జరిగిందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘి ంచిన రెగ్యులర్ ఉద్యోగులు మొత్తం 24, వారిలో 19 షోకాస్ నోటీసులు, వారిలో ఐదుగురికి సస్పెన్షన్ వేటు వేయటం జరిగినది. అలాగే 12 మంది అవుట్‌సోర్సింగ్, 5 కాంట్రాక్ట్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించట మైనది. అలానే 30 మంది వలంటీర్లను తొలగించటం జరిగిందని చెప్పారు.

కామ్రేడ్ అవ్వారి భవనారాయణ సేవలు మరువలేనివి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: పీడబ్ల్యూడీ వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ) వ్యవస్థాపకులు కామ్రేడ్ అవ్వారి భవనారాయణ సేవలు పీడబ్ల్యూడీ ఉద్యోగులు ఎన్న టికీ మరువలేనివని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. పట్టణంలోని ఏఐటీయూసీ అవ్వారి భవనారాయణ కార్యాలయంలో గురువారం భవనారాయణ 30వ వర్ధంతిని, యూనియన్ స్థాపకులు తోట పిచ్చయ్య, దుర్గా ప్రసాదుల వర్ధంతి కార్యక్రమాలను ఏఐటీయూసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ అవ్వారి భావనారా యణ, పిచ్చయ్య, దుర్గాప్రసాదుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వైదన వెంకట్, పీడబ్ల్యూడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జక్రం, డేవిడ్, ప్రజానాట్య మండలి కార్యదర్శి షేక్ చిన్న జాను సైదా, సీపీఐ రొంపిచర్ల మండల కార్యదర్శి అంజిరెడ్డి, రుక్మినమ్మ, పేతురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి చెన్నా శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-వినుకొండ : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా చెన్నా శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని కారంపూడి రోడ్డులో ఉన్నటువంటి పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్త లతో కలిసి ర్యాలీగా బయలుదేరి వచ్చి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఓ వరదా సుబ్బారావుకు చెన్నా శ్రీనివాసరావు నామినేషన్ పత్రాలను అందజేశారు. సీఎస్ఆర్ మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థిగా ఈరోజు గురువారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టైనా తెలుగు దేశం పార్టీ అయినా ప్రజలు వాటికి ఓటు వేస్తే అది మతతత్వ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీకే చెందుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు హనుమంతరెడ్డి అడపాల రత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా గురువారం నాటికీ నామినిషన్ ముగింపు సమయానికి మొత్తం వినుకొండ నుండి 39 నామినేషన్‌లు వేసినట్లు ఆర్వో సుబ్బారావు తెలిపారు.

చిలకలూరిపేట రైల్వే లైన్ సాధన కోసం చేయి చేయి కలుపుదాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జిల్లాలో పారిశ్రామిక కేంద్రంగా విరాజిల్లుతున్న చిలకలూరిపేటలో రైలు కూత వినబడటం లేదని, ఇక్కడ రైల్వేలైను కావాలన్న ఈ ప్రాంత వాసుల కల కలగానే మిగిలిపోతున్నదని, దశాబ్దాలుగా చిలకలూరిపేట ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ఈ రైల్వేలైన్ సాధన కోసం ఒక్కటై కదులుదాం అంటూ చిలకలూరిపేట రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వేలూరు గ్రామంలో రైల్వేలైన్ సాధన సమితి ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఆచార్య ఎన్జీ రంగా హయాం నుంచి ఈ ప్రాంతానికి రైల్వేలైను ఏర్పాటు చేయాలని గతం నుంచి ఎన్నో ప్రయత్నాలు కొనసాగాయని, ఎంపీలుగా ఎన్నికయ్యే ప్రతిఒక్కరూ రైల్వేలైను ప్రస్తావన లేకుండా, హామీ ఇవ్వకుండా గెలిచిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది మళ్ల వెంకటేశ్వర్లు, ఎలిక శ్రీనివాసరావు, ఆలూరి పురుషోత్తం, ఎడవల్లి రామారావు, తంగిరాల జీవరత్నం, నన్నే, నానా, బొంత జాను తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ఘట్టం చివర రోజు కావటంతో ప్రధాన పార్టీ అభ్యర్థి ఎన్డీఏ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పమిడి నాగేశ్వరరావు, బీఎస్పీ పార్టీ వరగాని ఏడుకొండలు, జై భారతి భీమ్ రావు చిరంజీవి, భారత చైతన్య పార్టీ ఆల రామకృష్ణ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, వంగవీటి రాధాకృష్ణ, ఎర్రం శెట్టి రామకృష్ణ, మల్లెల వెంకట చలపతిరావు, అత్తిమల రమేష్, నెలకొద్దిటి వరప్రసాద్, బుజ్జి, కంచేటీ సాయి బాబు, బెల్లంకొండ రామ్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై గట్టి నిఘా

విశాలాంధ్ర-రెంటచింతల : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను మోహరించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు రేంజ్ డీఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి హెచ్చరించారు. గురువారం మండలం లోని రెంటాల, మంచికల్లు గ్రామాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటును పరిశీలించారు. రెంటాలలో ఎన్నికల సమయంలో పోలింగ్ శాతం ఏ విధంగా ఉంది? పోలింగ్ సరళి ఏక పక్షంగా జరుగు తోందన్న టీడీపీ నేతల ఆరోపణల నేపథ్యంలో స్థానిక పోలీసులు తీసుకుంటున్న చర్యలేంటి? విషయాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకు న్నారు. క్షేత్ర పర్యటనలో డీఐజీ వెంట గురజాల డీఎస్పీ పల్లపురాజు, ఎస్పై కేవీ నారాయణ రెడ్డి ఉన్నారు.

సంక్షేమ సారధి జగనన్నకు మళ్లీ పట్టం కడదాం

విశాలాంధ్ర-రెంటచింతల : సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని మాచర్ల అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ, సోదరి నాగమణిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారిరువురు స్థానిక వైసీపీ నేతలతో కలిసి రెంటచింతలలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వైసీపీ కరపత్రాలను అందించి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని అభ్యర్థిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పాలన కోసం జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తూ నవ రత్నాల ద్వారా కుల, మత రాజకీయాలకతీతంగా అర్హత కలిగిన ప్రతి కుంటుం బానికి లబ్దిచేకూర్చారన్నారు. ప్రచారంలో వారి వెంట వారి వెంట వైసీపీ జిల్లా నాయకులు పూజల రామయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, మోర్తల ఉమా, ఎంపీపీ సంపూర్ణమ్మ, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, పమ్మి సీతారామి రెడ్డి, పేర్ల ముత్తయ్య, ఆదూరి ఇన్నారెడ్డి, పులి ఓబుల్ రెడ్డి, ఉమ్మా రామాంజనేయ రెడ్డి, అల్లం ప్రతాప్ రెడ్డి, ఏరువ విజయ రెడ్డి, గాలి ప్రతాప రెడ్డి, ఏరువ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీదే గెలుపు : అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రానున్న ఎన్నికలలో మళ్ళీ అధికారంలోకి వైసీపీ ప్రభుత్వమే అధికారం లోకి వస్తుందని తనకు పూర్తి విశ్వాసమున్నదని జలవనరుల శాఖ మంత్రి సత్తెన పల్లి వైసీపీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. గురువారం సత్తెనపల్లి రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 175 సీట్లను గెలిపించే వాతా వరణం కనిపిస్తుంద న్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మరలా గెలిపించేందుకు సంక్షేమ పథకాలను పొందిన ప్రతి కుటుంబం ఎదురు చూస్తుందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేశానన్నారు. తన నామినేషన్‌కు నకరికల్లు రాజుపాలెం ముప్పాళ్ళ సత్తెనపల్లి రూరల్, పట్టణ ప్రాంతాలనుండి వచ్చిన వేలాది మంది చూస్తుంటే తనకు విజయం పై ఏటువంటి అపోహ లేదని మెజారిటీ ఇరవై వేలకు తగ్గితే తాను నైతికంగా ఓడినట్లెనన్నారు. మంత్రి వెంట మాజీ శాసనసభ్యుడు యర్రం వేంకటేశ్వర రెడ్డి, గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, యూత్ నాయకులు అచ్యుత శివ ప్రసాద్, న్యాయవాది రాజవరపు శివనాగేశ్వరరావు తదితరులున్నారు.

భారీ జనసందోహం నడుమ అంబటి నామినేషన్ :

గురువారం మంత్రి అంబటి రాంబాబు భారీ జన సందోహం నడుమ తమ నామపత్రాలను సమర్పించారు. ఉదయం రాజుపాలెం మండలంలోని నేతి వెంకన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూల రథంలో సత్తెనపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రామాల నుండి వచ్చిన వారికి తాలూకా సెంటర్, బస్‌స్టాండ్ సెంటర్, ఆటోస్టాండ్ సెంటర్ లో వద్ద భోజన ఏర్పాట్లు చేశారు. సీఐ శ్రీనివాసరావు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

వైద్యులను వేధించిన జగన్‌ను గద్దె దింపండి

విశాలాంధ్ర-నరసరావుపేట : సమాజం కోసం ఎంతగానో తపించే వృత్తుల్లో వైద్య వృత్తి ఒకటి. అలాంటి వృత్తి నుంచి వచ్చిన వాడిగా చెబుతున్నా నియోజకవర్గంలోని వైద్యులకు అండగా నిలిచే బాధ్యత తీసుకుంటానని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణంలోని కపిలవాయి విజయ్ కుమార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆర్ఎంపీ, డాక్టర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు, లావు మేఘన, పట్టణంలోని ముఖ్య డాక్టర్లు హాజరయ్యారు. జగన్ రెడ్డి ధనదాహం కారణంగా రాష్ట్రంలో వేలాది మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలు కల్తీ మద్యంతో ప్రాణాలు కోల్పోతున్నారు. నర్సీపట్నంలో డాక్టర్ సుధాకర్, చిత్తూరులో డాక్టర్ అనితారాణి లాంటి వారిని వేధించిన విధానం అత్యంత బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

కన్నాను గెలిపించండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రానున్న ఎన్నికలలో సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ను గెలిపించాలని కన్నా నాగరాజు కోరారు. గురువారం టౌన్ 11వ వార్డ్‌లో ప్రతి అపార్ట్‌మెంట్‌కి వెళ్లి గుం టూరు నగర మాజీ మేయర్ సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కన్నా నాగరాజు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకం ద్వారా తల్లికి వందనం కింద బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి 15000 ఇవ్వనున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి కల్పించనున్నామన్నారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ని పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుని అత్యధిక మెజారిటీతో గెలిపించా లని ప్రజలను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తెనపల్లి : సార్వత్రిక ఎన్నికల సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణ తరపున 4వ సెట్ నామినేషన్ పత్రాలను నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణకి మాజీ మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి అందజేశారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప నామినేషన్ స్వీకరించిన రిటర్నింగ్ అధికారి గతంలో రెండు సెట్లనామినేషన్లు కన్నా సమర్పించారు. చివరి రోజున రాజుపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, న్యాయవాది దుగ్గినేని బాపయ్య చౌదరి ఆర్వోకు నామినేషన్ పత్రాలను కన్నా తరుపున అందించారు.

పేటలో అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ సాధిస్తా

విశాలాంధ్ర-నరసరావుపేట: రానున్న ఎన్నికలలో గతం కన్నా అధిక మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గురువారం తన నామినేషన్ కార్యక్రమనికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. నరసరావుపేట చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా తన నామినేషన్ కార్యక్రమం జరిగిందని అన్నారు. నామినేషన్ కు హాజరైన కార్యకర్తల ఉత్సాహం చూస్తే తన గెలుపు ఖాయమని తెలిపోయిందన్నారు. రాష్ట్రంలో వైసిపి గెలవటం ఖాయం, పల్నాడు జిల్లాలో ఏడు నియోజక వర్గాలతో పాటు పార్లమెంటు స్థానంలో మా పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ అన్నకి నీరాజనాలు పడుతున్నారాని, ఉత్తరాంధ్రలో అధిక స్థానాలు గెలుస్తామని అన్నారు. మా మేనిఫెస్టో కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని విశ్వసనీయ మేనిఫెస్టో అంటే వైసిపి మేనిఫెస్టో మాత్రమేనని అన్నారు. నిందలు వేయటం మాత్రమే తెలిసిన స్థానిక కూటమి అభ్యర్థి అరవింద్ బాబు అభివృద్ధి ఎం చేయగలరని ప్రశ్నించారు. బి.ఫాం కోసం శ్రీకాకుళం దాకా వెళ్ళాడని, సానుభూతి రాజకీయాలు చేయటానికి అరవింద్ బాబు పూనుకున్నారని ఎద్దేవ చేశారు.

మరలా వచ్చేది జగనన్న ప్రభుత్వమే

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రజల మద్దతుతో మళ్లీ గెలిచే ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని పొట్లూరు గ్రామ పంచాయతీలో బొల్లా బ్రహ్మానాయుడు కుటుంబ సభ్యులు, ఎంపిపి స్థానిక నాయకులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బొల్లా బ్రహ్మానాయుడు, ఎంపీగా పోటీ చేస్తున్న పాలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌కు మే 13న జరిగే ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేయడానికి తెలుగుదేశం పార్టీ నాయకుల వస్తున్నా రని, మోసపూరిత హామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దని కోరారు.

ఎన్నికల పరిశీలకులుగా డీఐజీ డాక్టర్ అజిత్ సింగ్

విశాలాంధ్ర-నరసరావుపేట: అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా ఉన్న పల్నాడు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ పరిశీలకులుగా కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన డీఐజీ డాక్టర్ అజిత్ సింగ్ గురువారం నరసరావుపేటకు చేరుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో ఉన్న డాక్టర్ అజయ్ సింగ్‌ను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచు అందజేశారు. పల్నాడు జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలు, అతి సమస్యాత్మక ప్రాంతాలపై పోలీస్ అధికారులు డీఐజీ అజయ్‌సింగ్‌కు వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు డీఐజీ సూచించారు.

మలేరియా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : దోమల నివారణకు ప్రజల సహకారం అవసరమని డాక్టర్ సంయుక్తరాణి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్‌సీహెచ్ నారాయణ తెలిపారు. గురువారం పురుషోత్త పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లచే ర్యాలీ నిర్వహించారు. దోమ కాటు ఆరోగ్యానికి చేటు, నీటి నిల్వలను దోమల వ్యాప్తికి పుట్టినిల్లు, దోమలు కుట్టకుండా వేపాకు పొగ లేదా లిక్విడ్ వాడాలి, దోమ తెరలు వాడాలి అంటూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు చలమారెడ్డి, జిలాని, కోటేశ్వరరావు, సయ్యద్ పీర్ పాల్గొన్నారు.

వైసీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి ఎంతో మంది వైసీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు తిమోతి, స్టీవెన్, శాంసన్, ఉదారు లక్ష్మణ్, చాన్ భాష, నాగుల్ షరీఫ్, నేతుల కోటేశ్వరరావు, నేతుల సాంబశివరావు, పెద్దిబోయిన బసవ య్య, బొంత వీరబాబు, పసుపులేటి రామనాథ్ తదితరులు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివయ్యకుటుంబం, జగదీష్ కుటుంబం, కల్లు సైదులు కుటుంబం, మర్రి రమేష్ కుటుంబం, ఉయ్యాల శేఖర్ కుటుంబం, సాయి కుటుంబం తదితరులు వైసీపీలో చేరారు.

భాదితుడిని పరామర్శ

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజవర్గం ఈపూరు మండలం ఇనుమెళ్ళ గ్రామంలో వైసీపీ అరాచకదాడుల్లో గాయపడి నరస రావుపేట నందు నెల్లూరు సూపర్ స్పెషలిటీ హాస్పటల్ చికిత్స పొందు తున్న వారిని వారిని పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల అభ్యర్థి జీవీ ఆంజనేయులు, వినుకొండ నియోజకవర్గం జన సేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నిశ్శంకర శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ గ్రామ నుండి పార్టీ చేరిక

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గంలోని ఈపూరు మండలం ముప్పాళ్ళ గ్రామ తెలుగుదేశం పార్టీకి నాయకులు సూరె మురళీకృష్ణ వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

సాగర్ కుడి కాలువకు నీటి విడుదల నిలిపివేత

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలు వకు గురువారం అధికారులు నీటిని నిలుపుదల చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుంచి తాగునీటి నిమిత్తం 8 టీఎంసీల నీటిని 17 రోజుల పాటు దిగువకు విడుదల చేశారు. వాటా పూర్తి కావడంతో అధికారులు గురువారం కుడి కాలువకు నీటిని నిలుపుదల చేశారు.

భాష్యానికి జేజేలు పలికిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ నామినేషన్ పండగ వాతావరణంలో జరిగింది. మహిళా కార్యకర్తలు ఎల్లో బెలూన్‌లతో ఘన స్వాగతం పలికారు. సుమారు 25 నుంచి 30 వేల మంది నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు మహిళామణులు హాజరయ్యారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్తిమల్ల రమేష్ తెలిపారు.

టీడీపీ అభ్యర్థి జూలకంటి గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర-దుర్గి: ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గి ఎస్సీ కాలనీలో గురువారం టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తనయుడు నాగార్జునరెడ్డి, భార్య శోభారాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ పథకాలు వివరిస్తూ నాగార్జున రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేస్తారని తెలిపారు. అదే విధంగా రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చాట్ల దీనయ్య, సింగు నాగేశ్వరరావు, పగడాల చెన్నా, జక్కా కొండలు, శెట్టిపల్లి నరసింహారావు, రాయపాటి మరియదాసు, మేకల దాసు, కటకం భవన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మలేరియా సబ్ యూనిట్ కార్యాలయం వారు మలేరియా పట్ల ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడ అనాఫీ లిస్ దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని కావున దోమలను నిర్మూలించడం ద్వారా మలేరియాను కంట్రోల్ చేయవచ్చునని మెడి కల్ ఆఫీసర్ రామా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రామానాయక్, డాక్టర్‌అజిత, సబ్‌యూనిట్ అధికారులు సుబ్బారావు, మధు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహిళలు కూడా రాజకీయంగా ఎదగాలి

విశాలాంధ్ర-గురజాల : మహిళలకు రాజకీయంగా ఎక్కువ అవకాశాలు ఇవ్వని రాజకీయ పార్టీలు..ప్రభుత్వాలు మనకు వద్దని, మనకు కూడా సమాన హక్కులు ఇవ్వాలని గురజాల నియోజకవర్గం అసెంబ్లీ ఎస్సీ మహిళ గంగవరపు మల్లమ్మ అన్నారు. గురువారం ఉదయం సుమారు 2000 మందితో భారీ ర్యాలీతో ఆర్డీవో కార్యాలయంలో రిటనింగ్ అధికారి ఆర్డిఓ రమాకాంత్ రెడ్డికి తన రెండు సెట్లు నామినేషన్ పత్రాన్ని నిమ్మకాయల మల్లమ్మ అందజేశారు. మీ అమూల్యమైన ఓటు తనకు వేయమని అభ్యర్థించారు.